# 9,791 కుటుంబాల్లో కల్యాణ'కాంతులు'...

- **పేదింటి ఆడబిడ్డలకు కల్యాణలక్ష్మి ద్వారా ఆర్థిక సాయం**
- **నియోజకవర్గంలో రూ.90.52కోట్లు లబ్ధిదారులకు పంపిణీ**


కల్యాణలక్ష్మి చెక్కు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే సండ్ర (ఫైల్)

సత్తుపల్లి, అక్టోబర్ 30 : నిరుపేద కుటుంబాల్లో ఆడబిడ్డ పెళ్లి భారం కాకూడదనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి కేసీఆర్ కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలను ప్రారంభించారు. గతంలో ఈ పథకం ద్వారా అందించే సాయం తొలుత రూ.51వేలు ఉండగా దీనిని అనంతరం రూ.75,116, తర్వాత రూ.1,00116లకు పెంచి అందిస్తున్నారు. అర్హులైన వారికి ఈ పథకం వర్తింపచేస్తుండడడంతో అనేక మంది లబ్ధిపొందారు. గడిచిన 9 ఏళ్ల కాలంలో రాష్ట్రంలో సుమారు 10 లక్షల మంది ఆడపిల్లల పెండ్లికి రాష్ట్ర ప్రభుత్వం సాయం అందించగా సత్తుపల్లి నియోజకవర్గంలో 9791 మందికి ఈ పథకం ద్వారా లబ్ధిచేకూరింది.

**బాల్యవివాహాలకు చెక్...**

గతంలో ఆడబిడ్డలకు పెళ్లి చేయాలంటే తల్లిదండ్రులు భారంగా భావించేవారు. దీంతో చిన్నతనంలోనే వివాహాలు చేసేవారు. గతంలో 15 ఏళ్లలోపు పిల్లలకు పెండ్లి చేసేవారు. దాంతో అమ్మాయిలు చదువుకు దూరమై కుటుంబభారం మోస్తూ సమాజంలో వెనుకబాటుకు గురయ్యారు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి కేసీఆర్ ఈ దురాచారాన్ని రూపుమాపడంతో పాటు ఆడబిడ్డ పెళ్లి భారం కాకూడదనే వారి వివాహ సందర్భంలో ప్రభుత్వం తరపున రూ. 1,00116 అందిస్తున్నారు. అయితే కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకం కింద లబ్ధిపొందేందుకు అమ్మాయి వయస్సు 18 ఏళ్లు నిండి ఉండాలనే నిబంధన విధించారు. దీంతో బాల్యవివాహాలు నిలిచిపోయాయి.

**ఇప్పటివరకు రూ.90.52 కోట్లు పంపిణీ**

కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకం ద్వారా ప్రభుత్వం సత్తుపల్లి నియోజకవర్గంలో 9791 మంది ఆడబిడ్డల వివాహాలకు 90.52కోట్లను ప్రభుత్వ కానుకగా అందించింది. నియోజకవర్గంలోని సత్తుపల్లి మున్సిపాలిటీతో పాటు తల్లాడ, కల్లూరు, పెనుబల్లి, సత్తుపల్లి, వేంసూరు మండలాల్లోని అర్హులైన ప్రతి కుటుంబానికి కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాన్ని వర్తింపచేసింది. ఈ పథకం కింద ఆర్థికసాయం మంజూరుకాగానే ఆ చెక్కులను ఎమ్మెల్యే సండ్ర నేరుగా లబ్ధిదారుల ఇండ్లకు వెళ్లి చెక్కుతో పాటు ఆయన సొంతంగా చీరెను లబ్దిదారులకు అందిస్తున్నారు.

### సీఎం కేసీఆర్‌కు రుణపడి ఉంటాం



ఆడబిడ్డ పెళ్లి చేయాలంటే భారంగా మారిన రోజుల్లో ముఖ్యమంత్రి కేసీఆర్ నా బిడ్డ పెండ్లికి కల్యాణలక్ష్మి పథకం ద్వారా రూ. 1,00116 అందించారు. దీంతో అప్పులేకుండా పెండ్లి చేసినం. ప్రభుత్వం సహకారం నాకు కొండంత అండనిచ్చింది. ముఖ్యమంత్రి కేసీఆర్ సాయం మరువలేం.

**– మారేపల్లి సత్యవతి, ఎన్టీఆర్‌నగర్, సత్తుపల్లి**

### కుమార్తె పెండ్లికి ప్రభుత్వ సాయం



నా కుమార్తె పెండ్లికి ముఖ్యమంత్రి కేసీఆర్ మేనమామలా రూ.1,00116 కల్యాణలక్ష్మి ద్వారా అందించారు. చెక్కును ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య చేతులమీదుగా తీసుకున్నాం. గతంలో ఎవరూ ఇలాంటి పథకాలు చేపట్టలేదు. ఈ పథకాలు చేపట్టిన ప్రభుత్వానికి ఎల్లప్పుడూ రుణపడి ఉంటాం.

**– మొక్కా సత్యవేణి, ఎన్టీఆర్‌నగర్, సత్తుపల్లి**

### పేదింటి ఆడబిడ్డల కండ్లలో వెలుగులు చూశా



ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకం ద్వారా మంజూరైన రూ.1,00116 చెక్కును లబ్ధిదారులకు అందించినప్పుడు వారి కండ్లలో వెలుగులు చూశా. అది నాకు ఎంతో తృప్తినిచ్చింది. గతంలో ఈ తరహా సాయం అందించిన దాఖలు దేశచరిత్రలోనే లేవు. ఇలాంటి పథకాల అమలు వల్ల పేదప్రజలంతా కేసీఆర్‌ను తమ నాయకుడిగా ఎన్నుకుంటున్నారు. ఇతర రాష్ట్రాలు సైతం తెలంగాణ పథకాలను ఆదర్శంగా

## కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లో చేరిక


బీఆర్ఎస్‌లో చేరిన వారితో ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య

కల్లూరు, అక్టోబర్ 30 : బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య ఆధ్వర్యంలో సోమవారం స్థానిక అంబేద్కర్‌నగర్‌లో కాంగ్రెస్, టీడీపీల నుంచి 100 కుటుంబాలు బీఆర్ఎస్‌లో చేరాయి. అంబేద్కర్‌నగర్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో తొలుత ఎమ్మెల్యే సండ్ర పార్టీలో చేరిన వారికి గులాబీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. రానున్న ఎన్నికల్లో సత్తుపల్లి అభ్యర్థిగా తనను ఆశీర్వదించి ఆదరించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు లక్కినేని రఘు, మేకల కృష్ణ, మేకా భద్రాచలం, రాచపోలు రాజశేఖర్, తోట వెంకటేశ్వర్లు, సీతారాములు, కనపర్తి వెంకటేశ్వర్లు, కోట పుల్లమ్మ, నారుమళ్ల ఎలిజిబెత్, కోట తేజ, సతీశ్‌కుమార్, మేకా సందీప్, రాంకీ, రఘు, ఉబ్బన వేణుబాబు, ప్రభాకర్, చిన్నయ్య, చింతలపూడి కృష్ణ, సిరసాని రామ్మోహన్, పెరుమాళ్ల గోపి, కోట చిమడయ్య తదితరులు పాల్గొన్నారు.

## గణపతి హోమంలో ఎమ్మెల్యే దంపతులు


హోమంలో పాల్గొన్న ఎమ్మెల్యే సండ్ర దంపతులు

సత్తుపల్లి టౌన్, అక్టోబర్ 30 : సత్తుపల్లి పట్టణ అయ్యప్ప స్వామి దేవస్థానంలో ఆలయ 8వ వార్షికోత్సవం సందర్భంగా సోమవారం తెల్లవారుజామున గణపతి హోమం నిర్వహించారు. ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య సతీసమేతంగా పాల్గొన్నారు. ఎమ్మెల్యే సండ్ర తిరిగి రాబోయే ఎన్నికల్లో ఘనవిజయం సాధించాలని అయ్యప్పను వేడుకున్నట్లు నాయకులు తెలిపారు. అనంతరం మధ్యాహ్నం ఆలయంలో అయ్యప్ప దీక్షాపరులకు బిక్షతో పాటు మహాన్నదానం కార్యక్రమం నిర్వహించారు.కార్యక్రమంలో నాయకులు కూసంపూడి మహేశ్, చింతలపాటి సత్యనారాయణ, వందనపు సత్యనారాయణ, దొడ్డా శంకర్‌రావు, అమరలింగేశ్వరరావు, భీమిశెట్టి శ్రీను, రావి నాగేశ్వరరావు, బొంతు శ్రీను, చంద్రశేఖర్, పొలిశెట్టి శివకుమార్, మెకానిక్ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ప్రభాకర్‌రెడ్డిపై దాడి హేయం : సండ్ర

సత్తుపల్లి, అక్టోబర్ 30 : బీఆర్ఎస్ దుబ్బాక అసెంబ్లీ నియోజకవర్గ అభ్యర్థి, మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డిపై సోమవారం జరిగిన దాడి హేయనీయమని ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య అన్నారు. ప్రజాస్వామ్యంలో భౌతిక దాడులు సరికాదని, ఎవరి ప్రచారం వారు చేసుకోవాలని, రాజకీయంగా గెలవలేకనే ప్రతిపక్ష పార్టీలు భౌతికదాడులకు దిగుతున్నాయన్నారు. కొత్తా ప్రభాకర్‌రెడ్డి ఆరోగ్యం త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

## నేడు దివ్యాంగులకు ఉచిత బస్‌పాస్ మేళా

కల్లూరు, అక్టోబర్ 30 : కల్లూరు లయన్స్‌క్లబ్ సహకారంతో దివ్యాంగులకు కల్లూరు నూతన బస్టాండ్‌లో మంగళవారం ఉచిత బస్‌పాస్ మేళా నిర్వహిస్తున్నట్లు సత్తుపల్లి డిపోమేనేజర్ యు.రాజ్యలక్ష్మి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.

## విద్యార్థులకు వ్యాసరచన పోటీలు


బహుమతులు అందిస్తున్న నిర్వాహకులు

సత్తుపల్లి టౌన్, అక్టోబర్ 30 : పట్టణంలోని గాయత్రీ కళాశాలలో ఏపీజీవీబీ ఆధ్వర్యంలో యువతకు లంచం వల్ల కలిగే నష్టాలను వివరిస్తూ అవగాహన కల్పించే నిమిత్తం సోమవారం వ్యాసరచన పోటీలు నిర్వహించారు. పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ సుబ్బారావు, ఏపీజీవీబీ అధికారులు రీజియన్ అడ్మిన్ నేహా, జి.సుధీర్‌కుమార్, మేనేజర్ జి.ప్రశాంత్ పాల్గొన్నారు.

# సండ్ర గెలుపును కాంక్షిస్తూ ముమ్మర ప్రచారం

పెనుబల్లి, అక్టోబర్ 30: కొత్తపల్లిలో బీఆర్ఎస్ అభ్యర్థి సండ్ర వెంకటవీరయ్య గెలుపునకు బీఆర్ఎస్ నాయకులు సోమవారం ముమ్మర ప్రచారం నిర్వహించారు. మ్యానిఫెస్టో కరపత్రాలను ప్రజలకు, లబ్ధిదారులకు అందజేస్తూ ప్రతిఒక్కరూ తప్పనిసరిగా కారు గుర్తుకు ఓటు వేసి సండ్రను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వారు కోరారు. కార్యక్రమంలో గాయం వెంకటేశ్వరరావు, చిలుకూరి వెంకటరామారావు, తెలగొర్ల జనార్ధన్, మందా రవి, కొనకాల వెంకటస్వామి, ముత్తుం పురుషోత్తం, కొత్తపల్లి ప్రసాద్, నీలాల రాము పాల్గొన్నారు.

తల్లాడ, అక్టోబర్ 30: సత్తుపల్లి నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య గెలుపు కోరుతూ సండ్ర యూత్ అండ్ సోషల్ మీడియా సభ్యుల ఆధ్వర్యంలో పినపాక, వెంకటాపురం గ్రామాల్లో సోమవారం విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి తిరుగుతూ బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను, అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ప్రజలకు వివరిస్తూ నవంబర్ 1న కల్లూరులో జరిగే సీఎం కేసీఆర్ బహిరంగసభను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు దూపాటి నరేశ్‌రాజు, శీలం శ్రీనివాసరెడ్డి, కాంపాటి శశికుమార్, పమ్మి కృష్ణారావు, తుళ్లూరి నరసింహారావు, నెలవల్లి నరసింహారావు, ఎక్కిరాల నాగేశ్వరరావు, ఎస్.కే.తాజ్, బాబు, రమేశ్, మస్తాన్, అమీర్, మౌలాలి, ఫకీర్, తేలపుట్ల నాగరాజు, ఉపేంద్ర, శివ, శ్రీను, మురళి, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

వేంసూరు, అక్టోబర్30: సత్తుపల్లి నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి సండ్ర వెంకటవీరయ్య విజయాన్ని కాంక్షిస్తూ భరణిపాడులో బీఆర్ఎస్ నాయకులు సోమవారం విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి తిరుగుతూ బీఆర్ఎస్ ప్రభుత్వ చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ కారు గుర్తుపై ఓటు వేసి ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్యను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ పగుట్ల వెంకటేశ్వరరావు, నాయకులు మందపాటి మహేశ్వరరెడ్డి, మందపాటి సునీతవెంకటరెడ్డి, కూరపాటి శ్రీనివాసరావు, బొంతు రామారావు, షేక్ బాలయ్య, పర్స హరీశ్, సింగపోగు రాజేశ్, సింగపోగు లక్ష్మీనారాయణ, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

**కేసీఆర్ బహిరంగ సభను జయప్రదం చేయండి**

వేంసూరు, అక్టోబర్30: కల్లూరులో నవంబర్ 1న జరిగే సీఎం కసీఆర్ బహిరంగసభను విజయవంతం చేయాలని ఎంపీపీ పగుట్ల వెంకటేశ్వరరావు తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ ఈ బహిరంగసభకు మండలం నుంచి వేలాదిమందిగా బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు హాజరై విజయవంతం చేయాలని కోరారు.




పెనుబల్లి : లంకపల్లిలో గడపగడపకూ ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు, తల్లాడలో.., వేంసూరులో..